# ప్రకాశం జిల్లా అభివృద్ధికి పోరాడండి!

## పాలకులను నిలదీయండి!!

**- సిపియం**

ప్రియమైన ప్రజలారా,

- అభివృద్ధి అంటే పాలకపార్టీల నాయకుల అభివృద్ధి కాదు – ప్రజల అభివృద్ధి.
- అభివృద్ధి అంటే సిమెంటు రోడ్లు, పెద్ద పెద్ద మాల్స్, ఫ్లైఓవర్లు కాదు. ఉపాధి కల్పించడం, ప్రజల కొనుగోలు శక్తి పెరగడం. జీవన ప్రమాణాలు పెరగడం.
- అధికారపార్టీ, ప్రతిపక్షపార్టీ అందరూ ప్రకాశంజిల్లా వెనుకబడిందంటారు – వెనుకబడి వుండటానికి దోషులెవరు. ఎవరిని నిందించాలి. ప్రతిపక్షంలో వున్నప్పుడు వెనుకబడిందంటారు. అధికారంలోకి వచ్చిన తరువాత వాగ్దానాలతో సరిపుచ్చుతారు. అమలు చేయ్యాల్సింది ఎవరు? ప్రజలే నిర్ణయించాలి.

**వ్యవసాయంలో వెనుకబాటు - అభివృద్ధిలేని పారిశ్రామిక రంగం**
**ముందుకు సాగని వెలుగొండ, ఇతర ప్రాజెక్టులు**
**అదోగతిలో విద్యారంగం**
**ప్రైవేటు వ్యక్తుల చేతిలో వైద్యరంగం - ప్రజలకు అందని వైద్యం**
**అభివృద్ధికాని మౌలిక సదుపాయాలు - కుంగదీస్తున్న ఫ్లోరిన్ రక్కసి**
**అన్నింట్లో వెనుకబడిన ప్రకాశంజిల్లా.**

**కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వాలు జిల్లా అభివృద్ధికి చేయాల్సినవి**

1) రామాయపట్నం పోర్టునిర్మాణం.
2) నడికుడి – శ్రీకాళహస్తి , దొనకొండ – ఒంగోలు రైల్వే లైన్లు.
3) వెలుగొండ, ఇతర ప్రాజెక్టులు సంవత్సర కాలంలో పూర్తి.
4) వాన్‌పిక్ భూములు ప్రభుత్వం స్వాధీనం కావాలి. టెక్స్‌టైల్స్ పరిశ్రమలతో పారిశ్రామిక అభివృద్ధికి తోడ్పడాలి.
5) దొనకొండను పారిశ్రామిక క్లష్టర్‌గా ప్రకటించి భూములు కేటాయించాలి.
6) మైనింగ్ రంగానికి జాతీయ ఉత్పత్తి జోన్‌గా కనిగిరిని ప్రకటించాలి. ప్రభుత్వరంగంలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీని నిర్మించాలి.
7) చీమకుర్తిలో మైనింగ్ యూనివర్శిటీని స్థాపించాలి.
8) మౌలిక సదుపాయాలు (రోడ్లు, రవాణా, విద్యుత్, నీరు) అభివృద్ధికి ప్రభుత్వం పెట్టుబడులు వెయ్యికోట్లు పెట్టాలి.
9) దళితులు, గిరిజనుల విద్యాభివృద్ధికోసం అన్ని మండలాల్లో గురుకుల పాఠశాలలు తక్షణం ప్రారంభించాలి.
10) సాగుకు వీలైన ప్రభుత్వ బంజర్లును పేదలకు పంచాలి.

**1) అభివృద్ధికి ఆమడదూరంలో జిల్లా ప్రజలు :** పంటల ధరలు పడిపోవడం, కరువు కాటకాలు రైతాంగాన్ని కుంగదీశాయి. కొనుగోలు శక్తి దారుణంగా పడిపోయింది. జిల్లాలో నూటికి 70% కుటుంబాలకు మరుగు దొడ్డి సౌకర్యం లేదు. 38% కుటుంబాలకు స్నానపుగదులులేవు. 62% కుటుంబాలకు కట్టెపుల్లలే వంటకు ఆధారం. 54% కుటుంబాలకు 1 గది ఇల్లు మాత్రమే. ఇళ్ళు లేనివారు కూడా పెద్ద సంఖ్యలోనే వున్నారు. భూమిలేని వారు 50% కుటుంబాలు. అతి తక్కువ ఆదాయంతో 70%మంది ప్రజలు జీవిస్తున్నారు.

2) **వ్యవసాయం :** జిల్లాలోని 19.5 లక్షల ఎకరాల భూమిలో కేవలం14 లక్షల ఎకరాలు సాగవుతుంది. నీటివనరులు అందుతున్న భూమి 3 లక్షల ఎకరాలు మాత్రమే. 80% భూమి వర్షాధారంమీద ఆధారపడి వుంది. గ్లోబలైజేషన్ మూలంగా వ్యాపార పంటలకు ధరలు లేక వ్యవసాయం ఒడిదుడుకులకి లోనవుతుంది. రైతులు అప్పులపాలవుతున్నారు. ఆత్మహత్యలు రాష్ట్రంలో తొలుత ప్రారంభమైంది ఈ జిల్లాలోనే.

3) **వనరులు వున్నా ప్రజల అభివృద్ధిని నిర్లక్ష్యం చేసిన పాలకపార్టీలు :** శింగరాయకొండ, కొణిజేడు, వై.పాలెం, ఒంగోలు, అద్దంకి కొండల్లో ఇనుప ఖనిజం 295 మిలియన్ టన్నులు వుంటుందని,చుండి, వలేటివారిపాలెం కొండల్లో గ్రానైట్ ఖనిజం 319 మిలియన్ టన్నులు వుంటుందని అంచనా. రిజర్వు ఫారెస్టు ఏరియాలో బైరెటీస్ 71 వేల మెట్రిక్ టన్నులు, మాంగనీసు 1 లక్షా 35 వేల టన్నులు కనిగిరి కొండల్లో యురేనియం, చీరాల, చిన్నగంజాంలలో సిలికాన్ శాండ్, చైనాక్లే లభిస్తాయని అంచనాలు. పొగాకు ఉత్పత్తులు, పాలు, పండ్లతోటలు అధికంగా ఉత్పత్తి అవుతున్నవి. ఈ వనరులు వెలికితీసి పరిశ్రమలు పెట్టడానికి పాలకపార్టీలైన తెలుగుదేశం, కాంగ్రెస్ ప్రభుత్వాలు కనీస శ్రద్ధకూడా పెట్టలేదు. అభివృద్ధి అంటే ప్రజల అభివృద్ధి తప్ప కొన్ని భవనాలు, కొందరి సంపద కాదు.

**ప్రాజెక్టులు – నీరు :** జిల్లాలో 6 ప్రాజెక్టులు ప్రారంభించారు. పూర్తికాలేదు. వెలిగొండ ప్రాజెక్టు, పూర్తయితే 5 లక్షల 75 వేల ఎకరాలకు సాగునీరందుతుంది. ప్రభుత్వానికి చిత్తశుద్ధిలేదు. ఈ సం।। 1500 కోట్లు అవసరం. కానీ 153 కోట్లు మాత్రమే కేటాయించింది. చంద్రబాబే టన్నెల్‌ను సందర్శించినా పనులు ఆగిపోయి వున్నాయి. ప్రాజెక్టులు సం।। కాలంలో పూర్తి, వ్యవసాయరంగాభివృద్ధికి ప్రభుత్వ పెట్టుబడులు పెంచాలి.

4) **పారిశ్రామిక రంగం :** జిల్లాలో ఒక్కటికూడా భారీ పరిశ్రమలేదు. 5 లక్షల మంది కార్మికులున్నారు. జిల్లాలో చిన్న చిన్న పరిశ్రమలు 6,879. వీటిలో 71,000 మంది కార్మికులకు మాత్రమే చాలీ చాలని ఉపాధి దొరుకుతుంది. ప్రభుత్వ పెట్టుబడులు భారీ పరిశ్రమలకు వస్తేనే అనుబంధంగా ప్రైవేట్ రంగంలో పరిశ్రమలు వస్తాయి. చిన్నచిన్న పరిశ్రమలతోపాటు పెద్ద పరిశ్రమలు రావాలి.

5) **ఆధోగతిలో విద్యారంగం :** ఏ ప్రాంతమైనా అభివృద్ధి కావాలంటే విద్యాభివృద్ధి చాలా ముఖ్యం. జిల్లాలో 34 లక్షల మంది వుంటే సంతకం మాత్రమే పెట్టగలిగిన వారిని కూడా లెక్కిస్తే 19 లక్షలు.15 లక్షల మంది అక్షరాస్యతకు దూరంగా వున్నారు. రాష్ట్రంలో దళితులు అత్యధిక శాతం ఉన్న జిల్లా. కానీ విద్యలో దళితులు, గిరిజనులు బాగా వెనుకబడి వున్నారు. వీరికోసం ప్రతిష్టగలిగిన విద్యా సంస్థ ఒక్కటి కూడా లేదు. ప్రత్యేకంగా గురుకుల పాఠశాలలు వీరికొరకు ప్రారంభించాలి. స్వాతంత్ర్యం వచ్చి 68 సం।। గడిచినా ఒక్క యూనివర్శిటీ కూడా ఏర్పాటు చేయలేకపోయారు. ప్రస్తుత విద్యాభివృద్ధి పరిస్థితి దారుణంగా వుంది. కార్పొరేట్ సంస్థలు ప్రాథమిక విద్య వరకు ప్రవేశించి ప్రభుత్వ రంగాన్ని ధ్వంసం చేస్తున్నాయి. అధిక ఫీజుల దోపిడితో పేదలు విద్యకు దూరమవుతున్నారు. దళిత, గిరిజన తరగతులు తీవ్రంగా నష్టపోతున్నారు. జిల్లా లో ప్రభుత్వరంగంలో మైనింగ్ యూనివర్శిటీని ఏర్పాటు చేయాలి.

6) **ఉద్యమిద్దాం - జిల్లా అభివృద్ధిని సాధిద్దాం :** ప్రజల అభివృద్ధే జిల్లా అభివృద్ధికి మూలం. కొన్ని ప్రాంతాల అభివృద్ధి సమాగ్రాభివృద్ధి కాదు. వికేంద్రీకరణ ద్వారా సాగే అభివృద్ధే సమగ్రాబివృద్ధి. సరళీకరణ విధానాల వలన కేంద్రీకరణ అభివృద్ధి అసమాన అభివృద్ధికి దారితీస్తుంది. ప్రాంతాల మధ్య అంతరాలను పెంచుతోంది. అందువల్లే మనజిల్లా వెనుకబడింది. ప్రస్తుతం రాష్ట్ర అభివృద్ధి అంటే రాజధాని అభివృద్ధిగా తెలుగుదేశం ప్రభుత్వం ప్రకటిస్తోంది. గతంలో అభివృద్ధి అంటే హైదరాబాద్ అభివృద్ధేనని తెలుగుదేశం వ్యవహరించింది. ఇప్పుడు మళ్లీ అదే విధానాలు చేపట్టింది. మన జిల్లాలో రియల్ఎస్టేట్ వ్యాపారం నుండి అన్ని వ్యాపారాలు చతికిలబడటానికి కారణం తెలుగుదేశం ప్రభుత్వ విధానాలే. అభివృద్ధికి కేంద్ర బిందువు ప్రజలవ్వాలి. వికేంద్రీకరణ తోనే ఇది సాధ్యం. శ్రీకృష్ణ కమీషన్ కూడా ఈ విషయం చెప్పింది. అందుకే అందరం ఉద్యమిద్దాం. జిల్లా అభివృద్ధి ని సాధిద్దాం కదలండి, మద్దతివ్వండని అర్థిస్తున్నాం. ఆగష్టు 1–3వరకు జరిగే ప్రచారాందోళనల్లోనూ, 14న జరిగే ధర్నాలోనూ పాల్గొనాల్సిందిగా ఆహ్వానిస్తున్నాం.

**భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు), ప్రకాశంజిల్లా కమిటి.**